# ANDHRA PRADESH PANCHAYAT RAJ DIPLOMA ENGINEERS ASSOCIATION

(Recognised by Govt. of AP vide G.O. Ms. No.598, Dated: 08.09.1980)

President
Er. SK RIYAZ AHAMED
Cell : 98859 30039

Finance Secretary
Er. A. RAMBABU
Cell : 80080 42999

General Secretary
Er. G. HANUMANTHA RAO
Cell : 94902 34250


## ఎ.పి. పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలి

పంచాయితీరాజ్‌శాఖ మంత్రిగారికి,

పంచాయితీరాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీగారికి,

పంచాయితీరాజ్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్‌గారికి,

పంచాయితీరాజ్ ఇంజనీరింగు డిపార్టుమెంటులో పనిచేస్తున్న డి.ఇ.ఇ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)/ఎ.ఇ. (అసిస్టెంట్ ఇంజనీర్)/టి.వో. (టెక్నికల్ ఆఫీసర్)/ఎ.టి.వో. (అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్) /జె.టి.వో. (జూనియర్ టెక్నికల్ ఆఫీసర్) / పి.టి. (ప్రింటింగ్ టెక్నీషియన్) /డబ్ల్యు.ఐ. (వర్క్స్ ఇన్స్‌పెక్టర్)లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎ.పి.పి.ఆర్. డిప్లొమా ఇంజనీర్ల సంఘం సమస్యల పరిష్కారంపై సమర్పిస్తున్న వినతిపత్రం.

### *1) డి.ఇ.ఇ. ప్రమోషన్లలో (1:3) కేడర్ స్ట్రెంగ్త్ అమలుచేయాలి*

సర్వీసులో చేరిన ఎ.ఇ.లు 30 సం॥ల పైగా పనిచేసినా ఒక్క ప్రమోషను పొందకుండా చేరిన పోస్టులోనే రిటైర్ అవుతున్నారు. దీనికి మూలకారణం డిప్యూటీ ఇ.ఇ. ప్రమోషనుకు ఎ.ఇ/ఎ.ఇ.ఇల మధ్య ప్రారంభం నుండి అమలులో వున్న 1:2 నిష్పత్తిని 1:3గా 1999 సం॥లో మార్పు చేయడం. శ్రీ సుందరేశన్ వన్ మాన్ కమీషన్ ఈ మార్పును ఆనాడు అంగీకరించలేదు. (రిపోర్ట్ నెం. 221) అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు (1:2) పాత నిష్పత్తినే కొనసాగించాలని నోటు ఆర్డర్స్ ఇచ్చారు. (సి.నెం. 71291/E.III/ఎ1/91-పేరా 322, తేది 31.5.1997, పేరా 357, తేది 26.12.1997). అయినప్పటికీ ఇంజనీర్-ఇన్-చీఫ్ పక్షపాతవైఖరితో ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి 1:3గా మార్పించారు. డిపార్టుమెంటులోని చీఫ్ ఇంజనీర్ల కమిటీ చేసిన సిఫారసును సాకుగా చూపారు. ఆ కమిటీలో అందరూ గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు వుండగా డిప్లొమా ఇంజనీర్ల ప్రతినిధి ఒక్కరూ లేరు. 1) ఆర్. కొండలరావు, 2) డి. భాస్కరరావు, 3) సి.ఎన్. సురేష్, 4) జె.వి. కనకలింగేశ్వరరావు, 5) ఎమ్. రాఘవులు, 6) ఎమ్.ఎస్.ఆర్.కె. చౌదరి, 7) ఎమ్‌కె. అజాద్, 8) డి. పాపయ్య గుప్తాలతో కూడిన ఆ కమిటీ 12.8.1994న దుర్మార్గమైన ఈ సిఫారసులు చేసింది. 1:2ను 1:3గా మార్పు చేసిన సమయాన డిపార్టుమెంటులో అప్పటికే పనిచేస్తున్న ఎ.ఇ.లను దీని నుండి మినహాయించాల్సి వుండగా అలా చేయలేదు. అందరికీ 1:3 నిష్పత్తిని అమలుచేశారు. దీనిపై జీ.ఓ. 15, తేది 8.1.1999 జారీచేసినపుడు 30 రోజులు డిప్లొమా ఇంజనీర్స్ ఆందోళన చేశారు. ఉద్యమానికి స్పందించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నలుగురు కేబినెట్ మంత్రులతో కమిటీని నియమించింది. పాత నిష్పత్తి 1:2 ప్రకారం ఎ.ఇ/ఎ.ఇ.ఇలకు డిప్యూటీ ఇ.ఇలుగా ప్రమోషన్లు ఇవ్వాలని మంత్రుల కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

దీనిని ఆమోదించిన ప్రభుత్వం 2005 ప్యానెల్ సంవత్సరం వరకు ప్రమోషన్లలో 1:2ను అమలుచేశారు (జి.ఓ.నెం. 312, తేది 17.8.2002). అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం ఈ నిష్పత్తిని తిరిగి 1:3గా ఎలాంటి పరిశీలన



O/o. The Engineer-in-Chief, Panchayat Raj Department, Andhra Pradesh State, Erramanzil Colony, Hyderabad-082.
E-mail: apprdea.hyd@gmail.com, Website: www.apprdea.org

జరపకుండా ఏకపక్షంగా మార్చివేసింది (జీ.ఓ. 429, తేది 31.8.2005). నేడు మొత్తం ఎ.ఇ./ఎ.ఇ.ఇలు 1759 మంది వుండగా ఎ.ఇ.లు 1049 మంది ఎ.ఇ.ఇ.లు 710 మంది పనిచేస్తున్నారు. కేడర్ స్ట్రెంగ్త్‌లో ఎ.ఇ.లు 67% వుండగా వారికి 1:3 ప్రకారం డిప్యూటీ ఇ.ఇ. ప్రమోషన్లలో కల్పించిన వాటా 25% మాత్రమే. ప్రభుత్వం ఎ.ఇ./ఎ.ఇ.ఇల మధ్య కేడర్ స్ట్రెంగ్త్ 1:1గా నిర్ణయించి ప్రమోషన్లు మాత్రం 1:3గా పేర్కొన్నది. ఈనాడు పనిచేస్తున్న మొత్తం 489 మంది డిప్యూటీ ఇ.ఇ.లలో 1:3 ప్రకారం డిప్లొమా డిప్యూటీ ఇ.ఇ.లు 121 మంది వుండాలి. కాని కేవలం 48 మంది మాత్రమే వున్నారు. 1:3 వుండాల్సింది 1:9గా వున్నారు. డిప్లొమా కోటాలోని మిగిలిన 73 పోస్టులు గ్రాడ్యుయేట్ ఇంజనీర్లు అనుభవిస్తున్నారు. కనుక 1:3 ప్రకారం ఎవరి కోటా వారితో భర్తీ చేస్తేనే కొంతవరకు న్యాయం జరుగుతుంది. దీనికై డిప్యూటీ ఇ.ఇ. పోస్టుల్లో 1:3 నిష్పత్తి ప్రకారం కేడర్ స్ట్రెంగ్త్ అమలుచేసి ఎ.ఇ./ఎ.ఇ.ఇలకు ప్రమోషన్లు ఇవ్వాలి.

2015 పిఆర్‌సి ప్రమోషన్ల విషయంలో "ప్రతి ఉద్యోగి రిటైర్ అయ్యేలోగా కనీసం రెండు ప్రమోషన్లు పొందే విధంగా చర్యలు తీసుకోవా"లని (వాల్యూమ్-1, చాప్టర్-18.09.2) ప్రభుత్వానికి సూచించింది.

సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో ఈ విధంగా తీర్పు ఇచ్చింది.

"Reasonable promotional opportunities should be available in every wing of public service. That generates efficiency in service and fosters the appropriate attitude to grant for achieving excellence in service. In the absence of promotional prospects, the service is bound to degenerate and stagnation kills the desire to serve properly."

(AIR 1988 SC 1033, Raghunath Pratap Singh vs Secretary, Home)

పై విషయాలను పరిగణించి ప్రమోషన్ల విషయంలో డిప్లొమా ఇంజనీర్లకు జరిగిన అన్యాయాన్ని సరిచేసి డిప్యూటీ ఇ.ఇ. ప్రమోషన్లలో ఎ.ఇ./ఎ.ఇ.ఇల మధ్య 1:3 కేడర్ స్ట్రెంగ్త్ అమలుచేయాలి.

### *2) ఇ.ఇ. ప్రమోషన్లలో డిప్లొమా డి.ఇ.ఇ.లకు చానెల్ పునరుద్ధరించాలి*

డిపార్టుమెంటు ప్రారంభం నుండి ఇ.ఇ. ప్రమోషన్‌కు డిగ్రీ, డిప్లొమా డి.ఇ.ఇల మధ్య (1:3) కేడర్ స్ట్రెంగ్త్ అమలులో వున్నది. దీనిని ఏకపక్షంగా రద్దుచేస్తూ డిగ్రీ అర్హత వుంటేనే ఇ.ఇ. ప్రమోషను ఇవ్వాలని 2009 సంవత్సరంలో రూల్స్ మార్చారు. రాష్ట్రంలోని అన్ని ఇంజనీరింగు శాఖల్లో ఇ.ఇ ప్రమోషన్లకు డిప్లొమా డి.ఇ.ఇలకు అర్హత వుండగా కేవలం పి.ఆర్.లో దీన్ని రద్దు చేశారు (జీ.ఓ. 338, తేది 7.11.2009). డిప్లొమా డిప్యూటీ ఇ.ఇలకు ఇ.ఇ. ప్రమోషనుకు ఉన్న అర్హతను తొలగించడానికి ఇఎన్‌సి సిఫారసు చేయలేదు (లెటర్ నెం. డి1(4)/51539/2055, తేది 10.1.2007). కాని కోర్టు కేసును సాకుగా తీసుకొని డిప్లొమా డిప్యూటీ ఇ.ఇలకున్న ప్రమోషను ఛానెలును ప్రభుత్వం తొలగించింది. నేడు మొత్తం 58 ఇ.ఇ. పోస్టుల్లో (1:3) కేడర్ స్ట్రెంగ్త్ ప్రకారం 14 మంది డిప్లొమా డి.ఇ.ఇ..లు వుండాలి. కాని ఒక్కరూ లేరు. కోర్టు ఇచ్చిన ఏకపక్ష తీర్పును సవాల్ చేయకుండా సర్వీసు రూల్స్ సవరించి ఇ.ఇ. పోస్టుకు డిప్లొమా డిప్యూటీ ఇ.ఇలను అనర్హులుగా ప్రభుత్వం చేసింది. 50 సంవత్సరాలుగా వున్న ప్రమోషను అవకాశాలను తొలగించింది. 2008 సంవత్సరంలో పి.ఆర్. నుండి విడిపోయిన ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలో డిప్లొమా డిప్యూటీ ఇ.ఇ.లకు ఇ.ఇ.గా ప్రమోషను అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది (జీ.ఓ. 1622, తేది 2.11.2011). కోర్టు తీర్పు తరువాతనే ఈ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. మాతృశాఖ పి.ఆర్.లో వారికి లేని అవకాశం చీలిన ఆర్‌డబ్ల్యుఎస్ డిపార్టుమెంటులో కల్పించడం జరిగింది. రెండు శాఖలకు సెక్రటరీ, మంత్రి ఒక్కరే వున్నారు.

ఏ పోస్టుకైనా విద్యార్హతలు పెంచిన సందర్భంలో అప్పటివరకు పనిచేస్తున్నవారికి మినహాయింపు ఇవ్వడం సహజ న్యాయసూత్రం కాగా దీన్ని కూడా పాటించలేదు. గతంలో వున్నట్లుగా ఇ.ఇ. ప్రమోషనుకు డిప్లొమా డి.ఇ.ఇలకు అర్హత కల్పిస్తూ, 1:3 కేడర్ స్ట్రెంగ్త్ అమలుచేస్తూ సర్వీసు రూల్సు మార్పు చేయాలి.

### 3) ఎ.ఇ. నియామకాలలో ఇన్ సర్వీసు వెర్సస్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌ల మధ్య 70:30 అమలుచేయాలి

జీ.ఓ. నెం. 296, తేది 20.5.1994లో పేర్కొన్న సర్వీసు రూల్స్‌లో ఎ.ఇ. పోస్టుకు ఇన్‌సర్వీసు, డైరెక్టు రిక్రూటీల మధ్య 50:50 కోటా వున్నది. ఎ.ఇ. పోస్టుకు ఫీడర్ కేటగిరీలయిన డబ్ల్యు.ఐ., డి.ఎమ్.లు 20 సంవత్సరాలు పూర్తయినా ప్రమోషన్లు రాకపోవడంతో, 50% వున్న ఇన్‌సర్వీసు కోటాను 70%కు పెంచాలని డిప్లొమా ఇంజనీర్ల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. తేది 3.6.1994 నుండి 13.6.1994 వరకు 13 రోజులు రాష్ట్రమంతా సమ్మె జరిగింది. డిమాండును ఒప్పుకుంటూ ప్రభుత్వం వ్రాతపూర్వక ఒప్పందం చేసుకొని ఇన్‌సర్వీసు కోటాను 50% నుండి 70 శాతానికి పెంచడానికి జి.ఓ. 1240, తేది 3.8.1994 జారీచేసింది. దీనిప్రకారం అనేకమంది డబ్ల్యుఐ/డిఎమ్‌లు ఎ.ఇ.లుగా ప్రమోషన్ పొందారు. 1998 సం॥లో ఏపిపిఎస్‌సి ద్వారా రిక్రూట్ అయిన ఎఇలు కొందరు ఏపిఏటిలో సీనియారిటీ గురించి కేసు వేయగా (ఓ.ఎ.నెం. 7702/2006) సర్వీసు రూల్స్‌కు 70:30 సవరణ చేయకుండా ఇచ్చిన ఎగ్జిక్యూటివ్ జి.ఓ. 1240ను ఏపిఏటి సస్పెండ్ చేసింది. కోర్టు తీర్పును పరిగణించి సర్వీసు రూల్స్‌కు 70:30 సవరణ వెంటనే చేయాల్సిన ప్రభుత్వం నేటిదాకా కాలం గడిపింది.

ఇటీవలే డైరెక్టు రిక్రూట్‌మెంటు కోటాలో ఎ.ఇ.లను నియమించడానికి ఖాళీల వివరాలు పంపమని ఇఎన్‌సిని ప్రభుత్వం కోరింది. 70:30కి బదులుగా 50:50 ప్రకారం ఎ.ఇ.ల పోస్టులలో ఖాళీలను లెక్కించి 339 మంది ఎ.ఇల రిక్రూట్‌మెంటుకు ఇఎన్‌సి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దానితోపాటుగా 114 మంది ఎఇఇల పోస్టులు రిక్రూట్ చేయడానికి అనుమతించారు. వాస్తవానికి శాఖలో నేడు అన్ని ఖాళీలు లేవు. అన్ని జోన్లలో ప్రస్తుతమున్న మొత్తం ఖాళీలు 99 కాగా ఇంకా 118 మంది ఎ.ఇ.లు బయట శాఖల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు. 136 మంది సూపర్ న్యూమరరీ పోస్టుల్లో పనిచేస్తున్నారు. వీరందరినీ పరిగణిస్తే ఎలాంటి ఖాళీలు లేనట్టే భావించాలి.

డిపార్టుమెంటు ఆరంభం నుండి 1967, 1998 సంవత్సరాలలో కేవలం రెండుసార్లు మాత్రమే ఏపిపిఎస్‌సి ద్వారా డైరెక్టు రిక్రూట్‌మెంటు చేశారు. ఇన్ని సంవత్సరాలు రిక్రూట్‌మెంటు చేయకుండా పాత ఖాళీలను లెక్కించి, పనిచేస్తున్నవారి స్థానంలో రిక్రూట్ చేస్తున్నారు. డిపార్టుమెంటును పిఆర్/ఆర్‌డబ్ల్యుఎస్‌గా 2008 సంవత్సరంలో స్వార్థ ప్రయోజనాల కోసం పూర్వ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి విభజించడంతో పి.ఆర్.లో 1231 ఎ.ఇ/ఎ.ఇ.ఇ. పోస్టులకుగాను 1102 మంది ఎ.ఇ.లు, 747 ఎ.ఇ.ఇ.లు ఆప్షన్స్ ఇచ్చారు. అంటే 681 మంది ఎ.ఇ./ఎ.ఇ.ఇ.లు సర్‌ప్లస్ అయ్యారు. దీనితో పోస్టుల కొరత ఏర్పడి, అనేకమంది బయటి శాఖల్లో తాత్కాలికంగా పనిచేయడం జరుగుతోంది. విభజన సందర్భంలో ఉద్యోగుల ఆప్షన్స్ అంగీకరించాలని 36 రోజులు సమ్మె చేయగా వ్రాతపూర్వకంగా ప్రభుత్వం అగ్రిమెంటు చేసుకొన్నది (తేది 27.8.2007). కాబట్టి 2008 సంవత్సరంలో పి.ఆర్. డిపార్టుమెంటుకు ఆప్షన్స్ ఇచ్చినవారందరి సర్వీసులు రెగ్యులరైజ్ చేసి ఆ తదుపరి ఏర్పడిన ఖాళీలను మాత్రమే 70:30 నిష్పత్తిలో భర్తీచేయాలి. అలాగాకుండా నేడు ప్రతిపాదించిన 339 ఎ.ఇ.లు 114 ఎ.ఇ.ఇలు క్రొత్తగా రిక్రూట్ అయితే 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎ.ఇ.లు 400 మంది రోడ్డున పడతారు. కాబట్టి 2008 సంవత్సరం నాటికి ఆప్షన్స్ ఇచ్చిన వారందరినీ రూల్స్ రిలాక్స్ చేసి సర్వీసులు రెగ్యులరైజ్ చేయాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఆనాడు కేడర్ స్ట్రెంగ్త్ ప్రకారం ఆప్షన్స్‌ను తీసుకోలేదు కనుక ఈనాడు కేడర్ స్ట్రెంగ్త్‌ను లెక్కించడం సమంజసం కాదు. శాఖలో ఈనాడు పనిచేస్తున్న వారికి ఉద్యోగభద్రత కల్పిస్తూ వాస్తవ ఖాళీలను మాత్రమే ఏపిపిఎస్‌సికి నోటిఫై చేయాలి. ప్రభుత్వం వ్రాతపూర్వకంగా అంగీకరించిన ఒప్పందం ప్రకారం ఎఇ పోస్టుకు ఇన్‌సర్వీసు, డైరెక్టు రిక్రూట్‌మెంటు మధ్య 70:30గా కోటా నిర్ణయించాలి.

### 4) ఎ.ఇ.ల సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలి. సీనియారిటీ లిస్టులు ఆమోదించాలి

ఏపిఎస్ & ఎస్ఎస్ఆర్ రూల్ 16 ప్రకారం నియామకం పొందిన 60 రోజుల్లో ఉద్యోగి ప్రొబేషన్ ప్రారంభించి 2 సం॥ల సర్వీసు పూర్తి అయిన వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలి. కాని 25 సం॥లు సర్వీసు పూర్తి చేసుకున్న ఎ.ఇలకు ఈనాటికీ

రెగ్యులరైజేషన్ / సీనియారిటీ లిస్టులు లేవు. కేడర్ స్ట్రెంగ్త్‌ను వంకగా చూపెడుతూ అనేకమంది ఎ.ఇలకు అడ్‌హాక్ ప్రమోషన్లు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా రెగ్యులరైజ్ చేయడంలేదు. ప్రొబేషన్ డిక్లేర్ చేయడానికి డిపార్టుమెంటు టెస్టు పాసు కావాల్సి ఉన్నది. టెస్టు చివరి పరీక్ష రోజును పాసు అయిన తేదీగా ఎఫ్ఆర్ ప్రకారం ఇన్ని రోజులుగా పరిగణించారు. దీనిని మార్చుకుంటూ గందరగోళ పరిస్థితి కల్పించారు. గెజిట్‌లో ప్రచురించిన తేదీ, రిజల్టు వచ్చిన తేదీ అంటూ అనేకమార్లు సీనియారిటీ లిస్టులు మార్పు చేశారు. ప్రొబేషన్‌కు పరిగణించే కాలం కూడా 3 సం॥లు అని ఒకసారి, 2 సం॥లు మాత్రమేనంటూ ప్రభుత్వమే సందిగ్ధంలో వున్నది. అక్కౌంటు టెస్టు ఆలస్యంగా పాసు అయినవారికి 16(హెచ్) ప్రకారం నోషనల్ తేదీలను ప్రభుత్వం నిర్ణయించాలి. సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నుండి దీనికి ఆమోదం రాదు. ఇఎన్‌సికి సీనియారిటీలు తయారుచేయాలన్న శ్రద్ధ వుండదు. ఈవిధంగా 1982 సంవత్సరం నుండి పనిచేస్తున్న వందలాది ఎఇలకు సీనియారిటీ లిస్టులు ఈనాటికీ తయారుచేయలేదు. జోన్-1లో 1997 సం॥, జోన్-2లో 1982, జోన్-3లో 1982, జోన్-4లో 1991 సం॥ వరకే ప్రొవిజినల్ సీనియారిటీ లిస్టులు ప్రకటించారు. 2008 సంవత్సరంలో పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ రెండు శాఖలుగా ప్రభుత్వమే విభజించినపుడు ఆప్షన్స్ ఇచ్చిన ఉద్యోగులను ఎటువంటి షరతులు లేకుండా రెండు డిపార్టుమెంట్లలో స్వీకరించారు. కేడర్ స్ట్రెంగ్త్, ఇన్ సర్వీసు వెర్సస్ డైరెక్టు రిక్రూట్‌మెంటు కోటా నిబంధనలను, ఆంక్షలను ప్రక్కన పెట్టి ఆప్షన్స్ ఇచ్చిన అందరినీ రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై వున్నది. నేడు పనిచేస్తున్న ఎ.ఇలందరి సర్వీసులు తక్షణమే రెగ్యులరైజ్ చేసి సీనియారిటీ లిస్టులు ఆమోదించాలి.

### *5)* అడ్‌హాక్ ఎఇలకు పే ఫిక్సేషన్

25 సంవత్సరాలు పైగా సర్వీసు పూర్తిచేసిన డబ్ల్యుఐ/డిఎమ్‌లు 80 మందికి ఇటీవలె ఎఇలుగా అడ్‌హాక్ ప్రమోషను ఇస్తూ వారి పాత పోస్టు స్కేలులో వేతనం ఇస్తున్నారు. ప్రమోషను పోస్టులో విధులు, బాధ్యతలు నిర్వహిస్తున్నవారికి ఎఇ పోస్టులోనే వేతనాలు ఇవ్వాలి. వీరందరూ ప్రమోషన్ నాటికి ఎ.ఇ. పోస్టు కనీస వేతనం రూ. 31,460 కంటే ఎక్కువ బేసిక్ పే డ్రా చేస్తున్నారు. ప్రభుత్వానికి కూడా పే ఫిక్సేషన్ చేస్తే ఆర్థికభారం వుండదు. కావున అడ్‌హాక్ ప్రమోషను పొందిన ఎఇలందరికీ ఎఇ పోస్టులో పే పిక్సేషన్ చేయాలి.

### *6)* డిఎమ్‌గా ప్రమోషను పొందిన *10* సంవత్సరాల లోపు సర్వీసు వున్న డబ్ల్యుఐలకు పే ప్రొటెక్షన్ ఇవ్వాలి

డిఎమ్‌గా ప్రమోషను పొందిన 10 సంవత్సరాల లోపు సర్వీసు వున్న డబ్ల్యుఐలకు గతంలో పే ప్రొటెక్షన్ ఇవ్వలేదు. వర్క్ ఛార్జ్ ఉద్యోగుల సర్వీసు 10 సంవత్సరాల లోపు వున్నందున రెగ్యులర్ ప్రమోషనుగా పరిగణించలేదు. దీనితో ప్రమోషను పొందిన వారందరికీ పాత పోస్టులో కంటే ప్రమోషను పోస్టులో బేసిక్ పే తగ్గి నష్టం జరిగింది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరగా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖలో జీ.ఓ.నెం. 319, తేది 24.9.1998 ఇచ్చింది. ఈ జీ.వోను పిఆర్ శాఖలోని వారికి కూడా వర్తింపజేయాలని కొందరు కోర్టులో కేసువేయగా వారికి తీర్పు అనుకూలంగా వచ్చింది. కోర్టుకు పోయినవారికే పే ప్రొటెక్షన్ ఇచ్చి మిగిలినవారికి ఇవ్వలేదు. కావున డిఎమ్‌గా ప్రమోషను పొందిన 10 సంవత్సరాలలోపు సర్వీసు పూర్తి అయిన డబ్ల్యుఐలందరికీ ఇరిగేషన్ శాఖలో మాదిరిగా పే ప్రొటెక్షన్ ఇవ్వాలి.

### *7)* పిఆర్ఇడి సర్వీసు రూల్స్‌కు సవరణలు

ఎఇ పోస్టుకు గెజిటెడ్ హోదా కల్పించారు (జీ.ఓ. నెం. 84, ఐ&సిఎడి, తేది 14.6.2011). దీనివలన ఎ.ఇ. పోస్టును స్టేట్ సర్వీసు రూల్స్‌లో పొందుపరచాలి. రాష్ట్రం విడిపోయిన సందర్భంగా పిఆర్ఇడి సర్వీసు రూల్స్ సవరించి క్రొత్తగా జారీచేయాల్సిన అవసరం వున్నది.

### 8) పిటి/జెటిఓ/ఎటిఓ/టిఓలకు ప్రమోషన్లు ఇవ్వాలి - పే ఫిక్సేషన్ చేయాలి

2008 సంవత్సరంలో విభజన తర్వాత పిఆర్ డిపార్టుమెంటుకు ఆప్షన్స్ ఇచ్చినవారందరినీ ఎలాంటి మినహాయింపులు లేకుండా రెగ్యులరైజ్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలి. ప్రమోషన్ పోస్టులో పే ఫిక్సేషన్ చేయాలి. శాఖలోని వారందరికీ డైరెక్టు రిక్రూట్ మెంటు కోటాకు మినహాయింపు ఇచ్చి సర్వీసులు రెగ్యులరైజ్ చేయాలి.

### 9) ప్రతి ఎఇ/ఎఇఇలకి ఇద్దరు సైట్ ఇంజనీర్లను కేటాయించాలి

వర్క్ చార్జ్డ్ విధానం రద్దు చేయడంతో గతంలో డబ్ల్యుఐగా పనిచేస్తున్న వారందరూ రిటైర్ అయ్యారు. గతంలో తీసుకున్న 1000 మంది సైట్ ఇంజనీర్లలో ప్రస్తుతం 100 మంది మిగిలారు. కాంట్రాక్టు పద్ధతిలో నియామకాల వల్ల ఎవరూ నిలకడగా ఉండటంలేదు. ప్రస్తుతం 1600 మంది ఎఇ/ఎఇఇలు పనిచేస్తుండగా వీరికి కేవలం 500 మంది ఫీల్డు అసిస్టెంట్లు వున్నారు. పనులు త్వరగా జరగాలన్నా, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నా తగినంత సిబ్బంది వుండాలి. ప్రతి ఎఇ/ఎఇఇకి కనీసం ఇద్దరు సైట్ ఇంజనీర్లను పర్మనెంటు పద్ధతిలో నియమించాలి.

### 10) పనిభారానికి అనుగుణంగా క్రొత్త పోస్టులు మంజూరుచేయాలి

డిపార్టుమెంటులో పనిభారం అనేక రెట్లు పెరిగినా తగినన్ని పోస్టులు మంజూరు చేయలేదు. పిఎమ్‌జిఎస్‌వై, నాబార్డ్, ఎమ్‌జిఎన్ఆర్ఇజిఎస్, ఆర్‌డిఎఫ్ నిధులు ఇస్తూ సిబ్బందిని ఇవ్వడంలేదు. పని ప్రమాణాల ప్రకారం ప్రస్తుతమున్న పోస్టుల సంఖ్యను కనీసం రెట్టింపు చేయాలి. సిబ్బంది కొరతతో పనుల నాణ్యత ప్రమాణాలు దెబ్బతిని ప్రజాధనం నిరుపయోగ మవుతున్నది. కావున పనిభారానికి తగినన్ని పోస్టులు మంజూరు చేయాలి.

డివిజన్ ఆఫీసులో పిఏ టు ఇఇ పోస్టులో డిప్యూటీ ఇఇని నియమిస్తే సమీక్ష సమావేశాలకు, సమాచారాన్ని తయారుచేయడం వీలవుతుంది. ప్రతి డివిజన్‌కు ఆఫీసు పనులకోసం ఒక డిప్యూటీ ఇఇ పోస్టును మంజూరుచేయాలి. ప్రస్తుతమున్న పిఐయు, పిఆర్ఐ విభాగాలలో పని పంపకం సక్రమంగా లేదు. కావున రెండు డివిజన్ల సిబ్బందిని కలిపివేయాలి. ప్రతి సబ్ డివిజన్‌లో ఐదుగురు ఎఇ/ఎఇఇలు, ఒక డిఎమ్, 10 మంది సైట్ ఇంజనీర్లు వుండే విధంగా విభాగాలను పునర్వ్యవస్థీకరించాలి. సెక్షన్, సబ్ డివిజన్, డివిజన్‌లలో పనిభారాన్ని బట్టి పోస్టుల సంఖ్యను పెంచాలి. మండలంలో వున్న ఎమ్ఇఓలందరినీ సబ్ డివిజన్ కంట్రోలులో పెట్టించాలి.

### 11) 3% అడ్మినిస్ట్రేటివ్ ఫండ్స్ నుండి తాత్కాలికంగా ఫీల్డు అసిస్టెంట్స్‌ను నియమించాలి

సిమెంటు రోడ్ల పనుల ఒత్తిడికి తగినట్లుగా సిబ్బందిని సమకూర్చడానికి 3% అడ్మినిస్ట్రేటివ్ ఫండ్ నుండి ప్రతి ఎఇ/ఎఇఇలకు కనీసం ఇద్దరు ఫీల్డు అసిస్టెంట్స్‌ను ఏర్పాటుచేయాలి. వీరిని నియమించుకొనే అధికారం ఎఇ/ఎఇఇలకు ఇవ్వాలి. అన్ని గ్రాంటులతో చేపట్టే పనుల నుండి 3% అడినిస్ట్రేటివ్ ఫండ్‌ను మినహాయించి డివిజన్ స్థాయిలో ప్రత్యేకనిధి ఏర్పరచాలి.

### 12) డిపిఆర్ తయారు కోసం కి.మీ.కి రూ. 15,000 ఇవ్వాలి

పిఎమ్‌జిఎస్‌వై, నాబార్డ్ రోడ్డు పనుల డిపిఆర్‌లు తయారుచేయడానికి ఎఇలు స్వంత డబ్బులు ఖర్చు పెట్టుకుంటున్నారు. ప్రతి ఒక కిలోమీటరు రోడ్డుకు డిపిఆర్ కయ్యే ఖర్చు రూ. 15,000 ఎఇలకు చెల్లించాలి.

### 13) 6/12/18/24 ఎస్‌జిపి/ఎస్‌పిపి స్కేల్స్ సకాలంలో ఇవ్వాలి

ఎస్‌జిపి/ఎస్‌పిపి స్కేల్స్‌కు అర్హత వున్నప్పటికీ చాలామంది ఎఇలకు ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది. డిసిప్లినరీ కేసుల వెరిఫికేషన్ నెపంతో ఎళ్ల తరబడి ఆలస్యం చేస్తున్నారు. కావున అర్హులైన ఎఇలందరికీ ఎస్‌జిపి/ఎస్‌పిపి స్కేళ్లు తక్షణమే మంజూరుచేయాలి. ఎవరిపైన డిసిప్లినరీ కేసులు పెండింగులో వున్నాయో వారి పేర్లు, వివరాలు వెబ్‌సైట్‌లో వుంచాలి. దీనివల్ల వెరిఫికేషన్ ఆలస్యం వుండదు.

### 14) పెండింగ్ డిసిప్లినరీ కేసులను పరిష్కరించాలి

డిసిప్లినరీ కేసుల విచారణ చాలా ఆలస్యంగా జరుగుతోంది. మైనర్ కేసులు 3 నెలల్లో, మేజర్ కేసులు ఆరు నెలల్లో విచారణ పూర్తిచేసి పరిష్కరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఏండ్ల తరబడి ఎంక్వైరీ, రిపోర్టులు పేరుతో కేసుల విచారణ తంతు నడుస్తోంది. కేసుల మూలంగా ప్రమోషన్లకు అర్హత కోల్పోతున్నారు. రిటైరైపోయిన తర్వాత అనేకమందికి పెన్షన్ ప్రయోజనాలు రావడంలేదు. కాబట్టి డిసిప్లినరీ కేసులన్నింటినీ ఆరు నెలల కాలపరిమితి విధించి పరిష్కరించాలి.

### 15) ట్రాన్స్‌ఫర్స్ / డెప్యుటేషన్స్

ట్రాన్స్‌ఫర్స్‌లో రాజకీయ జోక్యం తీవ్రమైంది. దీనిని నివారించడానికి కౌన్సిలింగ్ పారదర్శకంగా జోన్ యొక్క యూనిట్ ఆఫీసులో నిర్వహించాలి. అక్రమంగా చేస్తున్న డెప్యుటేషన్లను రద్దుచేసి బాధ్యులైన అధికార్లపై విచారణ జరపాలి.

### 16) సూపర్ న్యూమరరీ పోస్టులు - జీతాల సమస్య

జి.ఓ.నెం. 610 అమలులో భాగంగా ఎఇ/ఎఇఇ/డిప్యూటీ ఇఇలను జోన్ల నుండి స్థానికత ఆధారంగా బదిలీ చేస్తూ సూపర్ న్యూమరరీ పోస్టులు మంజూరు చేశారు. సూపర్ న్యూమరరీ పోస్టులు ఎవరికి మంజూరు చేశారో వారికి ఆ పోస్టుల్లోనే జీతాలు ఇవ్వాల్సి వుండగా వారిని రెగ్యులర్ పోస్టుల్లో బదిలీ చేసి ఇతరులను సూపర్ న్యూమరరీ పోస్టుల్లో వేశారు. దీనితో ట్రెజరీ శాఖ కొన్ని జిల్లాల్లో అభ్యంతరం తెలిపి జీతాలు నిలిపివేసింది. ఎనిమిది నెలలుగా ఐదుగురు ఎఇలకు, ముగ్గురు డిఇఇలకు జీతాలు రావడంలేదు. ఎవరికి సూపర్ న్యూమరరీ పోస్టులు మంజూరు చేశారో ఆ ఉద్యోగంలో ఉన్నంతకాలం ఆ పోస్టుల్లోనే వారికి జీతాలు చెల్లించి ఈ సమస్యను పరిష్కారం చేయాలి.

### 17) ఐటిఐ క్వాలిఫికేషన్స్ ఉన్న డబ్ల్యుఐలకు 1986 పిఆర్‌సిలో 1010-1800 స్కేలు వర్తింపజేయాలి

1986 పిఆర్‌సిలో ఐటిఐ క్వాలిఫికేషన్స్ ఉన్న వర్క్‌చార్జ్‌డ్ వారికి 1010-1800 స్కేలు ఇవ్వగా డబ్ల్యుఐలకు మాత్రం దీనిని అమలుచేయలేదు. కొంతమంది ట్రిబ్యునల్‌లో కేసులు వేయగా వారికి మాత్రం దీనిని అమలుచేశారు. మిగిలిన వారందరికీ కూడా 1010-1800 స్కేలును వర్తింపజేసి పే ఫిక్సేషన్ చేయాలి.

### 18) టైమ్‌స్కేలు ఉద్యోగులకు పిఆర్‌సి 2015 వర్తింపజేయాలి

పిఆర్/ఆర్‌డబ్ల్యుఎస్‌లో సుమారుగా 400 మంది టైమ్ స్కేలు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరికీ ప్రస్తుతం ఆ కేటగిరీ యొక్క కనీస వేతనం + డి.ఎ. చెల్లిస్తున్నారు. 2003, 2008 పిఆర్‌సిలను వీరికి వర్తింపజేశారు. కాని 2015 పిఆర్‌సిని ఈనాటికీ అమలుచేయలేదు. ఇరిగేషన్ శాఖలోని ఈ తరగతి ఉద్యోగులకు ప్రత్యేకంగా జీవో ఇస్తూ 2015 పిఆర్‌సి అమలుచేశారు. పిఆర్/ఆర్‌డబ్ల్యుఎస్‌లో టైమ్ స్కేలు ఉద్యోగులకు కూడా 2015 పిఆర్‌సిని వర్తింపజేయాలి.

### 19) ప్రతినెలా జీతంతో పాటుగా ఎ.ఇ.లకు ఎఫ్‌టిఎ చెల్లించాలి

అనేకచోట్ల బడ్జెటులో ప్రొవిజన్ లేదన్న కారణంతో ఎఇలకు ఎఫ్‌టిఎ చెల్లించడంలేదు. ఎఫ్‌టిఎను ప్రతినెలా జీతంతో పాటుగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఎఫ్‌టిఎ ప్రతి ఎఇకి అందేవిధంగా చూడాల్సిన బాధ్యతను ఇఇలపై ఉంచాలి.

### 20) ఎఇ/ఎఇఇల మధ్య వేతన వ్యత్యాసాన్ని సరిచేయాలి

గతంలో ఎఇ/ఎఇఇల మధ్య వేతన వ్యత్యాసాలు ఒక స్టేజి తేడాతో వున్నాయి. కాని 2015 పిఆర్‌సిలో ఎఇ/ఎఇఇల కనీస వేతనాల మధ్య అంతరం 7 ఇంక్రిమెంట్లు దాకా పెరిగింది. ఒకే పని, బాధ్యతలు నిర్వహిస్తున్న ఎఇ/ఎఇఇలకు వేతనాల మధ్య ఇంతటి తేడా వుండటం అన్యాయం. టాస్క్‌ఫోర్స్ పేరుతో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ల కమిటీ డిప్లొమా ఇంజనీర్లకు ద్రోహం

చేసింది. వేతనాల మధ్య ఈ వ్యత్యాసాన్ని తగ్గించాలని ఎఇ/ఎఇఇల స్కేళ్లు ఒక స్టేజి తేడాతో నిర్ధారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

| పిఆర్‌సి | ప్రారంభ వేతనం | | తేడా | | ఇంక్రిమెంట్లు |
|---|---|---|---|---|---|
| | ఎ.ఇ. | ఎ.ఇ.ఇ. | మొత్తం | శాతం | |
| 8వ పిఆర్‌సి | రూ. 8815 | 9285 | 470 | 5.3% | 2 |
| 9వ పిఆర్‌సి | రూ. 15280 | 16150 | 870 | 5.7% | 2 |
| 10వ పిఆర్‌సి | రూ. 31460 | 37100 | 5640 | 18% | 7 |

## 21) డివిజన్ / సర్కిల్ ఆఫీసుల్లో హెచ్‌డిల బాధ్యతలు

డివిజన్/సర్కిల్ ఆఫీసుల్లోని హెచ్‌డిలకు కేటాయించిన విధులు ఇతరులతో చేయించడం జరుగుతోంది. కాబట్టి డివిజన్/సర్కిల్ ఆఫీసుల్లోని హెచ్‌డిల విధులు/బాధ్యతల పై ఇఎన్‌సి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి.

## 22) సిసి రోడ్ల నిర్మాణం

చంద్రన్న బాట పేరుతో ఈ సంవత్సరం 3000 కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించారు. ఆలస్యంగా పనులు మంజూరు చేయడం, ఇసుక లభ్యం కాకపోవడం, గ్రామ సర్పంచ్‌లకు సిసి రోడ్ల నిర్మాణంలో తగినంత నైపుణ్యం లేకపోవడం, మిషనరీ కొరత, పనుల పర్యవేక్షణ కోసం తగినంతమంది ఫీల్డు సిబ్బంది లేకపోవడం, గ్రామంలో నీటికొరత వల్ల క్యూరింగ్ సరిగా చేయకపోవడం, 28 రోజుల పాటు రోడ్డుపై వాహనాల రాకపోకలను నిషేధించలేకపోవడం వంటి సమస్యల వల్ల నాణ్యతా ప్రమాణాలు సాధించడానికి అవరోధాలుగా ఉన్నాయి. ఫైనాన్షియల్ సం॥ ముగింపులోగా ఖర్చు జరిగినట్లుగా చూపించడానికి అధికారులు ఎఇలపై తీవ్రమైన ఒత్తిడి చేశారు. క్యూరింగ్ కాలం ముగియక ముందే బిల్లులు ఇవ్వాలని మెసేజ్‌లు పెట్టారు. అందువల్ల రోడ్ల నాణ్యతా విషయంలో ఎఇలను మాత్రమే జవాబుదారులుగా చేయరాదు. రోడ్లను నిర్మించిన వ్యక్తులనే బాధ్యులుగా చేయాలి. తగినంత సమయం, సిబ్బందిని ఇవ్వకుండా ప్రతి రోడ్డును కోర్ కటింగ్ చేస్తూ రిజల్ట్సు రావాలని ఎఇలను బలి చేస్తున్నారు. 3 మీటర్ల లోపు వెడల్పు / 50 సివిపిడి ట్రాఫిక్ వున్న రోడ్లను సిసి (1:2:4) నామినల్ మిక్స్‌తో నిర్మించాలని ఇచ్చిన ఉత్తర్వులు అన్ని నిధులతో నిర్మించే రోడ్లకు వర్తింపజేయాలి. సిసి రోడ్ల నాణ్యత మెరుగుపర్చడానికి కోర్ కటింగ్ తీసి రిజల్ట్సు వచ్చిన తర్వాతనే బిల్లులు చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రీ కాస్టు సిమెంటు బ్లాకులతో చిన్న రోడ్లను నిర్మించడానికి అనుమతించాలి.

## 23) ఇంజనీర్ల పై కలెక్టర్ల వేధింపులు నిలిపివేయాలి

జిల్లా అధికారి అయిన కలెక్టర్‌లు, మండలస్థాయి అధికారులైన ఎఇ/ఎఇఇలకు నేరుగా ఫోన్‌లు చేసి బెదిరిస్తున్నారు. పిఆర్ఇడి శాఖలో ప్రతి జిల్లాకు బాధ్యుడుగా ఎస్ఇ వున్నప్పటికీ క్రిందిస్థాయి ఉద్యోగులపై కలెక్టర్లు జులుం చెలాయిస్తున్నారు. కలెక్టర్లకు అధికారం లేకున్నా కొందరు ఎఇలను సస్పెండ్ చేశారు. సరెండర్ చేస్తున్నారు. జిల్లా అధికారి ఎస్ఇతో మాత్రమే కలెక్టర్లు శాఖకు సంబంధించిన విషయాలపై మాట్లాడాలి.

## 24) సోషల్ ఆడిట్

పనులు పూర్తయి కాలాతీతమైన తర్వాత సోషల్ ఆడిట్ పేరుతో పనులను పరీక్షిస్తున్నారు. నిర్ణీత కాలవ్యవధి లోపు మాత్రమే సోషల్ ఆడిట్ చేయాలని ఉత్తర్వులు ఇవ్వాలి.

***25) మీటింగులు / వీడియో కాన్ఫరెన్సులు తగ్గించాలి***

ఫీల్డులో పనిచేసే ఎఇ/ఎఇఇలకు మీటింగులు/వీడియో కాన్ఫరెన్సులు, రిపోర్టులు, సమీక్షలతో నెలలో 15 రోజులు వృధాగా పోతున్నాయి. వందలాది పనులు చూడటానికి సమయం చాలడంలేదు. కాబట్టి నెలకు రెండు రోజులు మాత్రమే మీటింగులు, వీడియో కాన్ఫరెన్సులు/రివ్యూలు జరపడానికి కేటాయించాలి.

***26) మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలి***

మెడికల్ రీయంబర్స్‌మెంటు బిల్లులు అనేక రోజులు పెండింగులో వుంటున్నాయి. మెడికల్ బిల్లులు ఆఫీసుకు వచ్చిన రెండు రోజుల్లో వాటిని సంబంధిత శాఖకు పంపాలని ఉత్తర్వులు ఇవ్వాలి.

***28) సెల్ ఫోన్స్ / లాప్‌టాప్స్***

ప్రతి ఎఇ/ఎఇఇకి సెల్‌ఫోన్ / లాప్‌టాప్ / ప్రింటర్ ఇవ్వాలి. ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి. స్టేషనరీ కోసం ప్రతి నెలా రూ. 1000 అలవెన్సు ఇవ్వాలి.

***29) ఎస్టిమేట్‌తో పాటు సబ్ ఎస్టిమేట్లను కూడా ఆమోదించాలి***

50 లక్షల పైన ఎస్టిమేట్లు ఇఎన్‌సి ఆఫీసులో టెక్నికల్ శాంక్షన్ చేస్తున్నప్పుడు సబ్ వర్క్ డిజైన్స్ / ఎస్టిమేట్లు అప్రూవ్ చేయకుండా ఎస్‌ఇ ఆఫీసులో చేసుకోవాలంటున్నారు. ఈ విధానం నిబంధనలకు విరుద్ధం. ఏ కార్యాలయం పరిధిలో ఎస్టిమేటు టెక్నికల్ శాంక్షన్ ఇస్తారో అన్ని సబ్‌వర్క్‌ల డిజైన్సు, ఎస్టిమేట్లను అప్రూవ్ చేయాలి.

***30) 25 సం॥ల సర్వీసు పూర్తయిన ప్రతి ఉద్యోగి సర్వీసు వెరిఫికేషన్ చేయాలి***

రిటైర్ అయినవారికి పెన్షన్ ప్రతిపాదనలు పంపే సందర్భంలో అనేకమైన లోటుపాట్లు ఎస్‌ఆర్‌లలో కన్పడతాయి. దీనితో పెన్షన్ ప్రతిపాదనలు ఆలస్యం అవుతాయి. దీనిని నివారించడానికి ఉద్యోగి సర్వీసు 25 సంవత్సరాలు పూర్తయితే సర్వీసు వెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది (పెన్షన్ రూల్-30). ప్రతి ఉద్యోగికి దీనిని అమలుచేయాలి.

***31) ఆర్‌టిఐ యాక్ట్ అమలు***

డిపార్టుమెంటులోని సిబ్బంది వివరాలు అనేకమందికి నిత్యం అవసరం అవుతుంటాయి. ప్రతిసారీ వీటిని ఆర్‌టిఐ యాక్ట్ క్రింద అడగడం జరుగుతున్నది. దీనిని నివారించడానికి వీలయినంత సమాచారాన్ని డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంచాలి.

తేది: 16.5.2016
హైదరాబాద్

**(జి. హనుమంతరావు)**
ప్రధాన కార్యదర్శి

**(ఎస్. రియాజ్ అహమ్మద్)**
అధ్యక్షుడు

కాపీ:
apprdea.org websiteలో ఉన్నది.